ప్రజాజ్యోతి
ఖమ్మం
ఆదివారం 10-3-2024 పేజీలు : 6



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా -ఎమ్మెల్యే**



2

# నాడు హామీలకు... నేడు శ్రీకారం



**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చొరవతో శరవేగంగా అభివృద్ధి పనులు**

**నేడు ఐదు రోడ్లకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**బోనకల్,మార్చి 09,ప్రజాజ్యోతి:** మండలంలో నేడు తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.మండల ప్రజల చిరకాల కోరిక మేరకు పలు గ్రామాలకు కావలసిన రోడ్లకు అధిక మొత్తంలో నిధులు కేటాయించిన భట్టి విక్రమార్క అభివృద్ధి పనులను శరవేగంగా పరుగులు పెట్టించేందుకు నేడు మధ్యాహ్నం 12:30 కలకోట నుంచి నారాయణపురం రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.డిప్యూటీ స్పీకర్ హయాంలో చేపట్టిన ఆళ్లపాడు రోడ్డుకు మరల కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హెూదాలో 5.39 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి నేడు ఆళ్లపాడు నుంచి నారాయణపురం రోడ్ కి శంఖుస్థాపన చేయనున్నారు.అనంతరం ఆళ్లపాడు నుంచి కే ఎల్ రావు రోడ్ వయ గోవిందాపురం రోడ్,గోవిందాపురం(ఏ) నుంచి మోటమర్రి రోడ్,లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్ అభివృద్ధి పనులకూ శంఖుస్థాపన చేయనున్నారు.గత ప్రభుత్వాలు ఈ రోడ్లను విస్మరించిన నాడు పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాటిని పూర్తి చేస్తూ పలు గ్రామాల ప్రజలకు రైతులకు నూతన రోడ్లను అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మరుగునపడిన రోడ్లకు ఉప ముఖ్యమంత్రి చొరవతో భారీ ఎత్తున నిధులు కేటాయించి,నిర్మాణ పనులు చేపట్టడం ఆనందంగా ఉందని భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వీటన్నిటిని పూర్తి చేయనున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**కల్లూరు, మార్చి 08, (ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రము లో ఆర్ఎస్ ఫౌండేషన్ అధినేత రేష్మ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి కానుకలను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా రేష్మ మాట్లాడుతూ ఆర్ఎస్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు దుస్తుల పంపిణీ, పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు, ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం మరియు పార్టీలు ఫంక్షన్లలో మిగిలిపోయిన ఫుడ్ ను సేకరించి పేద ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా కొన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నా ఆర్థిక స్తోమత సరిగా లేనందున దాతలు సహకరిస్తే మున్ముందు ఇంకా చాలా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని దయచేసి సహాయ సహకారాలు అందించేవారు 9959328824 నెంబర్ కు కాల్ చేసి ఆర్థిక సహాయాన్ని అందించవలసిందిగా కోరారు. ప్రతి సంవత్సరం కల్లూరు పట్టణంలో ఆర్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ కార్యక్రమానికి విచ్చేసిన మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బక్కాజడ్సన్ మేనిఫెస్టో విడుదల


**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని జడ్సన్ విజ్ఞప్తి**



**ఖమ్మం, మార్చి9 ప్రజా జ్యోతి :** ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీని బలపరుస్తున్న ఎమ్మెల్సీ ఎ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి బక్కాజడ్సన్ తన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణలో రాజకీయపార్టీలు సిండికేట్గా మారాయని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తన మ్యానిఫెస్టో రూపొందించామని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంగవైకల్యం తనకు ఉన్నప్పటికి ప్రజలకు సేవాచేయాలన్నా దృఢసంకల్పంతో ప్రజల పక్షాన వినిపించే గొంతుకగా తనను అత్యధిక మెజార్టీతో మొదటి పాదాన్యత ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. నానాటికి రాజకీయ కలుషిత పెరిగి పోతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి విద్య ఉద్యోగ అవకాశాలు సామాజిక భద్రత పేదవాడికి అవసరమైన కూడు, గూడు నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికి వాటిని విస్మరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టభద్రుల ఆకాంక్షకు అనుగుణంగా చీకటిపై తను నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తనను రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజలకు ఆమోద యోగ్యంగా ఆకర్షణగా ప్రజ సమస్యల పరిష్కారం దిశగా ఉన్నాయన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టీఐ కార్యకర్త కోయిని వెంకన్న, సామాజిక కార్యకర్తలు జ .రామనాథము, సుమన్, ఐఎన్ టియుసి మెడికల్ వింగు నాయకులు కెవిరామారావు, సామాజిక కార్యకర్తలు బి. రాము, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ ప్రారంభం

## సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



**కల్లూరు మార్చి 09(ప్రజా జ్యోతి):**
ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషాతో కలిసి ప్రారంభించారు. ఆర్టిసి ఎండి వి.సి.సజ్జనార్ ఆదేశానుసారం మేడారం జాతరకు వెళ్లలేని వారి సౌకర్యార్థం వారి ఇంటి వద్దకే మేడారం ప్రసాదాన్ని పంపిణీ చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా కేవలం 299 రూపాయలతో బుకింగ్ లు ప్రారంభించారు.దీనికి విశేష స్పందన లభించింది.సత్తుపల్లి డిపో పరిధిలో బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ ప్రారంభించారు. శనివారం కల్లూరులో ప్రసాద పంపిణీ కార్యక్రమములో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.మేడారం ప్రసాదం కొరకు ఆన్లైన్ ద్వారా గాని, నేరుగా గాని బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటికి చేరవేర్చే బాధ్యతను తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీని ఆదరిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న కస్టమర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా మీకు చేరువుగా వస్తువులను రవాణా చేయుటకు టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ముందుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తూ వస్తు రవాణాకు ఆర్టీసీ లాజిస్టిక్స్ ను ఉపయోగించుకోవాలని డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష ఈ సందర్భంగా తెలిపారు.

# 9నెలలుగా కనిపించని కొడుకు

**- వెతికించాలని కేసు పెడితే మమ్మల్ని తిప్పుతున్నారు.**

**- పోలీస్ జిల్లా బాస్ జోక్యంతోనే పరిష్కారం దొరుకుతుంది - విలేకరులతో వాంకుడోత్ శీను తల్లిదండ్రులు.**

**కారేపల్లి, మార్చి9, ప్రజా జ్యోతి**
సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామానికి చెందిన లకావత్ కమలి, రాందాస్ ల కుమారుడు శ్రీను కుటుంబం గాధ, కనిపించకుండా పోయిన కొడుకు కోసం తల్లిదండ్రులు పడే తపన. దీనికి సంబంధించి శనివారం కారేపల్లి మండల కేంద్రంలో వాంకుడోత్ కమలి రాందాసులు విలేకరులతో మాట్లాడారు. జరిగిన సంఘటన అంతా వారి మాటల్లోనే ...వెంకటయ్య తండా కు చెందిన వాంకుడోత్ కమలి రాందాస్ కు ఐదుగురు సంతానం నలుగురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. నలుగురు కొడుకులలో వాంకుడు శ్రీను చిన్నవాడు. సుమారు గత రెండు సంవత్సరాల క్రితం మహబూబాద్ దగ్గర ఉన్నటువంటి ఉత్తర తండా గ్రామానికి చెందిన అఖిలతో శ్రీనుకు వివాహం చేశారు. శ్రీను వివాహం అనంతరం చిన్నచిన్న పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం జూన్ నెలలో ఉన్నతంగా జీవించేందుకు ఆర్థికంగా డబ్బులు అవసరమని భావించి భార్య అఖిల తన తల్లి గారి ఇంటికి తీసుకుని వెళ్ళింది. రెండు నెలల అనంతరం శ్రీను మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో రైలు ఎక్కి హైదరాబాద్ వెళు తున్నట్లు అఖిల తెలిపింది. నాటి నుండి నేటి వరకు శ్రీను జాడ లేదు, ఎటువంటి సమాచారం లేదు. దీంతో రాందాస్, కమలి లు ఏం చేయాలో పాలు పోనీ స్థితిలో తమ కొడుకు ఆచూకీ కోసం వెతుకుతూనే ఉన్నారు. ఈ క్రమంలో రాందాస్ కమలీలు తన కుమారుడు శ్రీను కనిపించడం లేదు అంటూ కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కారేపల్లి పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కిన తర్వాత కనిపించడం లేదు అని



ఉండడంతో జీరో ఎఫ్ ఐ ఆర్ ను కారేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే శీను భార్య అఖిల తమ బంధువులతో కలిసి మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ద్వారా శ్రీను తల్లిదండ్రులను పిలిపించి నెల రోజుల్లో శ్రీనును వెతికి తీసుకొని రావాలని మౌఖికంగా ఆదేశాలు జారీ చేయడమే కాకుండా తెల్లకాగితం పైన రాతపూర్వకంగా రాయించుకున్నట్టు బాధితులు పేర్కొన్నారు. ఈ మిస్సింగ్ కేస్ చుట్టూ జరుగుతున్న సంఘటనలు అనేక అనుమానాలకు తావిస్తోంది. తమ కుమారుడు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే, ఎఫ్ఐఆర్ బదిలీ కాబడిన సమీప స్టేషన్ నుంచి పోలీసులు శీను తల్లిదండ్రులను పిలిపించుకొని మీరే నెల రోజుల్లో మీ కొడుకుని వెతికి తీసుకొని రావాలి అని చెప్పడం వెనుక అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీను భార్య అఖిల ఇతర కుటుంబ సభ్యులు సైతం కనిపించకుండా వెళ్లిపోయిన శ్రీను ఆచూకీ కోసం రాందాస్ కమలితో కలిసి ఫిర్యాదులో పాలుపంచుకొని పోలీసులను ఆశ్రయించకుండా మరొక పోలీస్ స్టేషన్ ద్వారా పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేద్దాం, లేదా అసలు మనిషి లేకుండానే విడాకులు తీసుకుందాం అని మాట్లాడుతున్నారని బాధితులు రాందాస్ కమలి పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలతో బెంబేలెత్తిపోయిన శ్రీను తల్లిదండ్రులు అసలు తమ కుమారుడు బ్రతికి ఉన్నాడా..? లేడా..?అనే ఆందోళన, అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీటికి పరిష్కారం మార్గం తెలియాలి అంటే అసలు శీను ఆచూకీ తెలియాలి..?లేదా..? శ్రీనుకు ఏం జరిగిందో తెలియాలి..?. ఇది కేవలం జిల్లా పోలీస్ కమిషనర్ ప్రత్యేక చొరవతోనే సాధ్యమవుతుందని బాధితులు వాపోతున్నారు.

## గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లు నందిని

**ఖమ్మం కల్చరల్ మార్చు 9 ప్రజాజ్యోతి**
ఖమ్మం నగరం ట్రంకు రోడ్డు లోని శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క దర్శిదర్శించుకుని,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ %రూ% బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మాడిశెట్టి మదన్మోహన్ పుచ్చకాయల వీరభద్రం శ్రీనివాస్ రెడ్డి. శేఖర్ గౌడ్,



బొడ్డు బొందయ్య దొబ్బల సౌజన్య బుల్లెట్ బాబు వడ్డే నారాయణ దేవేందర్ బాణాల లక్ష్మణ్ ఎస్కే రజ్జి గెల్లా కృష్ణవేణి టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ఆలయ అర్చకులు మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా -ఎమ్మెల్యే**

**ప్రజాజ్యోతి, మార్చి9 - ఏన్కూర్.**



ఏన్కూర్ మండల పరిధిలోని జన్నారం, హిమామ్ నగర్,గంగుల నాచారం, తిమ్మారావుపేట గ్రామాల్లో సుమారు 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైరా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం టీఎల్ పేట ఎన్ఎస్పి కాలువ దగ్గర కొంచెం సేపు ఆగి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వైరా రిజర్వాయర్ కు నీళ్లు మళ్లించే విషయమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, గుత్తా వెంకటేశ్వరరావు,ముక్తి వెంకటేశ్వరరావు,స్వర్ణ ప్రహ్లాద రావు, కొనకంచి రామకృష్ణ,ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మాచర్ల శ్రీను, ఇసనపల్లి నాగేశ్వరరావు, హెచ్చు అయోధ్య, పంతగాని నరేష్, సాయి రోహిత్, శేఖర్, ఈ ఈ వెంకటరెడ్డి, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణం ఎదుట రైతుల ఆందోళన

**ప్రజాజ్యోతి, మార్చి 9 - ఏన్కూర్**



శనివారం గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతులు ఏన్కూరులోని ఓ విత్తన దుకాణం ఎదుట ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.గార్లగొడ్డు గ్రామా నికి చెందిన కొంతమంది రైతులు గత డిసెంబర్ నెలలో ఏనుకూరులోని ఓ విత్తన దుకాణం నుంచి వరి విత్తనాలు తీసుకెళ్లి నాటారు. సుమారు 40 నుంచి 45 ఎకరాల్లో వరి విత్తనాలు నాటారు. ఎకరానికి 25 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. తీరా సమయానికి ముందే వరి ఈనడం మొదలవటంతో అది గమనించిన రైతులు ఆందోళన చెందారు. విత్తన దుకాణ యజమాని దృష్టికి తీసుకెళ్లిన ఆయన స్పందించలేదు. దీంతో రైతులు ఆ దుకాణం ఎదుట ఆందోళన చేశారు. ఈ విషయం వ్యవసాయ అధికారులు, పోలీసుల దృష్టికి వెళ్ళింది. తాము ఈ వరి విత్తనాలతో నష్టపోయామని నష్టపరిహారం చెల్లించాలని కంపెనీ వాళ్ళు వచ్చి సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

## సొంత ఖర్చులతో తూము వేయించిన కాపు సంఘం

**ఎర్రుపాలెం, మార్చి 9, ప్రజాజ్యోతి:**



మండల కేంద్రంలోని చింతల్ బజార్ లో వృధా నీరు పోవడానికి గ్రామపంచాయతీ నిధులు లేని కారణంగా కాపు సంఘం సొంత డబ్బుతో తూములు వేయటం జరిగింది. దీనిలో కాపు సంఘం అధ్యక్షుడు సూరంశెట్టి భాస్కర్ రావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణ్ రావు, మెట్టు కృష్ణ, సూరంశెట్టి రాజేష్ , సూరంశెట్టి రామారావు, కావేటి ధనలక్ష్మి పాల్గొన్నారు.

# తోటకూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ

**కారేపల్లి, మార్చి 9, ప్రజా జ్యోతి :**




సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం శివరాత్రి పండగ పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణం తిలకించేందుకు సుమారు వెయ్యి మంది భక్తులు హాజరైనారు. భక్తులు ఉపవాస దీక్షలో ఉన్నటువంటి వారికి స్వామివారి కళ్యాణం అనంతరం ఉపవాస దీక్ష విరమింప చేసే టైంలో అల్పాహారం తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య సత్య కుమారి దంపతులు భక్తులకు అల్పాహారం అందించారు. భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్పాహారం అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ వ్యవస్థాపకులు,భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ

**బోనకల్,మార్చి 09,ప్రజాజ్యోతి:**



మండల కేంద్రంలో శాంతి నిలయంలో శనివారం నర్సంశెట్టి నరేష్,బేబీ మొదటి వివాహ దినోత్సవం,నర్సంశెట్టి నరేష్ మేనకోడలు వేదాన్ని 3వ పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయంలో అనాధ దివ్యాంగ పిల్లల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం పిల్లలకు పండ్లు,బ్రెడ్ పంపిణి చేశారు.నరేష్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచనతో శాంతి నిలయంలో పుట్టిన రోజు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.వేదాన్షికి,పెళ్ళి రోజు జరుపుకున్న నరేష్ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్,బండి పవన్, బోనకల్లు శాంతి నిలయం వ్యవస్థాపకురాలు సిస్టర్ ఆల్ఫీ,సిస్టర్ బ్రూస్లీ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ పోటీల్లో సత్తా చాటిన మేడేపల్లి విద్యార్థినిలు

**సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు**

ముదిగొండ మార్చి 09(ప్రజా జ్యోతి)




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్పోర్ట్స్ పార్క్ లో ఉన్న ఫుట్బాల్ క్రీడా మైదానంలో ఈనెల 7,8న జరిగిన జిల్లా స్థాయి బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడేపల్లి బాలికలు సిల్వర్ మెడల్ సాధించారని పాఠశాల పిఈటి బియ్యని కృష్ణయ్య శనివారం తెలిపారు.ఈక్రీడలు ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్ వారిచే ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆదర్శ్ ఆద్వర్యంలో నిర్వహించారన్నారు.క్రీడల్లో గెలుపొందిన మేడేపల్లి హైస్కూల్ క్రీడాకారులకు ఖమ్మం నగర కార్పొరేటర్ ప్రశాంతిలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారని ఆయన చెప్పారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్లో మేడేపల్లి పాఠశాల విద్యార్థినిలు సిల్వర్ మెడల్ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నాగేశ్వరరావు,ఎంపిపి సామినేని హరిప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్,పెద్దలు శంకర్ రావు,ఉపేందర్,భాస్కర్ రావు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# గేటు కారేపల్లి లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**- ఆకర్షణగా నిలిచిన మహిళల కోలాటం. - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు**

**కారేపల్లి, మే 9 ప్రజాజ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి శివరాత్రి పర్వదిన సందర్భంగా కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో కె. వేణుగోపాలచార్యులు, ట్రస్టీ ఫౌండర్ పర్సా పట్టాభి రామారావు, ఆలయ ధర్మకర్త పరస శరత్ కుమార్ ల ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సాంప్రదాయం ప్రకారం మొదట గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద కళ్యాణపు దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో మహిళా కోలాట బృందం సందడితో దేవతామూర్తులను ఊరేగింపుగా మో సుకొని శివాలయం కు చేరుకున్నారు. అనంతరం గేటు కారేపల్లికి చెందిన హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు లక్ష్మీప్రసన్న దంపతులు, ఆలయ ధర్మకర్త పరస సనత్ కుమార్ శ్రీదేవి దంపతులతో ఆలయ పూజారి సురేష్ శర్మ కళ్యాణపు కతువును నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించుటకు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,యువత, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. స్వామి వాళ్ళ



కళ్యాణం అనంతరం గేట్ కారేపల్లి చెందిన మహిళా కోలాటం బృందం నిర్వహించిన కోలాట ప్రోగ్రామ్ కి భక్తులు ఆకర్షితులైనారు. అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంచినారు.

# మూడు గ్రామాల్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు

**- రూ.20లక్షల వ్యయంతో ఏర్పాటు - తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు**

**కారేపల్లి,మార్చి 9, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలం గేటుగారేపల్లికి చెందిన తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య,సత్యకుమారి దంపతుల ఆధ్వర్యంలో మూడు గ్రామాలలో ఉచిత మినరల్ పాంట్లను ఏర్పాటుచేసి తాగునీరు అందించేందకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి . తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20లక్షల వ్యయంతో మండల పరిధిలోని గేటుకారేపల్లి,రేగులగూడెం, సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వెంకటసాయి పెట్రోల్ బంకు సమీపంలో సురక్షిత తాగునీరు పాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తొలుత మూడు గ్రామపంచాయతీలలో రూ. 20లక్షల వ్యయంతో ప్రారంభించన్ను వాటర్ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ను ఉచితంగా అందజేస్తామని,రానున్న రోజులలో మరిన్ని గ్రామపం చాయతీలలో ఈ ఉచిత మంచినీటి సౌకర్యాన్ని



తోటకూరి ఫౌండేషన్ సహకారంతో అందజేస్తున్నట్లు పిచ్చయ్య,సత్యాకుమారి దంపతులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తోటకూరి ఫౌండేషన్ ముందుకు వచ్చి శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడల్లో బోనకల్ క్రీడాకారులు ఎంపిక

**- పాట్నా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులు - ఆనందం వ్యక్తం చేస్తున్నా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు**

**బోనకల్, మార్చి09, ప్రజాజ్యోతి:**





డాక్టర్ ఏఎస్ రావు నగర్ హైదరాబాద్ నందు మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ సెలక్షన్లో బోనకల్లుకు చెందిన ముగ్గురు క్రీడాకారులు టీ జ్యోతిర్మయి,కే రూప,జే ఓంకార్ లు బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపికయ్యారని బాల్ బ్యాడ్మింటన్ కోచ్ అమరేసి లింగయ్య తెలిపారు.ఒకేసారి ముగ్గురు బోనకల్ మండలానికి చెందినవారు ఎంపిక కావడం విశేషం.బాల్ బ్యాడ్మింటన్ కి ఎంపికైన క్రీడాకారులలో టి జ్యోతిర్మాయి స్థానిక బోనకల్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో చత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ నందు జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు,అధ్యాపకుల ప్రోత్సాహం జ్యోతిర్మాయికి ఎంతగానో దోహదపడింది.తమ విద్యార్థి ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.మరో క్రీడాకారిణి కే రూప బోనకల్ గురుకుల కళాశాల నందు తొమ్మిదో తరగతి చదువుతున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ జీ.పార్వతి,వ్యాయామ ఉపాధ్యాయులు స్వాతి, సంధ్యారాణిలు అధ్యాపక బృందం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తమ పాఠశాల విద్యార్థులు ఆటల్లో విద్యాసాధనలో అనేకమంది జాతీయ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరో క్రీడాకారుడు జై ఓంకార్ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ఎన్ బిజేఎన్ఆర్ నందు మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు.తన తండ్రి రామకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయుడు కావడం అతని,ప్రోత్సాహంతో ఆటల్లో ప్రావీణ్యత సంపాదించి నేడు జూనియర్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.కోచ్ అమరేసి లింగయ్య ప్రోత్సాహం ఎంతగానో ఉందని వారు తెలపడం జరిగింది.జాతీయ పోటీలకు ఎంపికైన వీరికి మార్చి 10వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు పోటీలలో వీరు పాల్గొననున్నారు.వీరి ఎంపిక పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేసి లింగయ్య,పలువురు సీనియర్ క్రీడాకారులు,క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫాసిస్టు మతోన్మాదులను ఓడించాలి, విప్లవశక్తులు ఐక్యం కావాలి

**సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ పిలుపు**




**తిరుమలాయపాలెం, మార్చి 9, ప్రజా జ్యోతి :** ప్రజా పంథామార్గంలో ప్రజా ఉద్యమాలను నడిపించి దోపిడీ పాలకవర్గాలకు, మతోన్మాద ఫాసిస్టు, కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాల కు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ పిలుపునిచ్చారు. శనివారం పిండిప్రోలు గ్రామంలో పార్టీ జాతీయ నాయకులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతి, పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతిని జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరావు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. సభ ప్రారంభానికి ముందుగా హాజరైన వందలాదిమంది ప్రజలు ప్రదర్శనగా వెళ్లి రాయల సుభాష్ చంద్రబోస్ స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి జండావిష్కరణ చేశారు. పార్టీ జాతీయ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. హాజరైన నాయకులు చిత్రపటానికి పూలు వేసి అమరవీరులకు జోహార్లు అర్పించారు. సభలో ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ సుమారు 50 సంవత్సరాలు పాటు రహస్య జీవితంలో ఉండి, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, దేశంలో పెరిగిపోతున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా విప్లవ పార్టీలన్నీ కలిసి పోరాడాలని కోరుకున్నారని ఆయన అన్నారు. సుభాష్ చంద్రబోస్ తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంవిప్లవ పాఠాలతో, జాతీయోద్యమ పోరాటాల స్ఫూర్తి తోటి, భారతదేశంలో జరిగిన అనేక కార్మిక రైతు పోరాటాలు స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఎది గాడని ఆయన అన్నారు. ప్రజా పోరాటాలలో అనేకమంది అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను వృధా పోనీయకుండా ముందుకు తీసుకుపోవాలని రాయల సుభాష్ చంద్రబోస్ ఆకాంక్షించారని ఆయన అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్తూ మతోన్మాదం తీవ్రంగా పెరిగిపోయి ప్రజల మీద అమానుష దాడులను కొనసాగిస్తున్నదని, నేడు అదే ప్రమాదకర స్థితిలో ఉన్నదని ప్రజలందరూ కూడా వామపక్ష శక్తులందరూ కూడా ఐక్యంగా ఎదుర్కొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి సుభాష్ దేవ్ ప్రసంగిస్తూ రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన ఆశయాలు సిద్ధాంతాలు సఫలీకృతం కావాలంటే విప్లవశక్తులందరూ కూడా ఐక్యం కావాలని అందుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తుందని, రవి కూడా అదే కోరుకున్నారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రజలందరూ కూడా ఆయన నడిచిన మార్గంలో ముందుకు నడవాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ రాయల నాగేశ్వరరావు ప్రజల మీద దాడులు చేస్తున్న భూసాన్య పెత్తందారి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రశ్నించుటం నేర్పారని, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పిలిపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలంలో రాయల నాగేశ్వరరావు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గ్రామాభివృద్ధిలో అలుపెరగని పోరాటం చేశారని జూనియర్ కాలేజీ, హైస్కూలు, సంత, హాస్పిటల్ అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోలిట్ బ్యూరో సభ్యురాలు కే రమ, పార్టీ జాతీయ నాయకులు కృష్ణ గోగయ్, గోకినేపల్లి వెంకటేశ్వర రావు, రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య, సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం, పార్టీ పాలెం డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, పార్టీ డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకుల పుసులూరి పుల్లయ్య, రాయల రాజ్ కుమార్ పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజినీ, మండల నాయకులు పులుగుజ్జు వెంకటస్వామి తదితరులు ప్రసంగించారు. ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. ఆరెంపల వెంకన్న, గొడుగు విజయ్, గొడుగు ముత్తమ్మ, ఎడ్లపల్లి నవీన్, నామా అప్పారావు, కత్తుల మల్లయ్య, నారాయణ, వీరబాబు, మధు, శంకర్, గోకినేపల్లి నరేష్ రామనబోయిన వెంకటేశ్వర్లు, రామనబోయిన నరసన్న, మీగడ సత్యం, మీగడ సైదులు, కలపాల జయమ్మ, కల్పన, వెంకటమ్మ, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో డిజిటల్ ఓటర్ కార్డు.. మీ ఫోన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకోండిలా

**ఖమ్మం మార్చి 9 ప్రజాజ్యోతి :** భారతదేశంలో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరికి కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ గుర్తింపు కార్డులను ఇస్తుంది. ఒక గుర్తింపు కార్డులా ఓటింగ్ కేంద్రంలోనే కాకుండా చాలా సందర్భాల్లో ఉపయోగపడుతుంది. అయితే ప్రతిసారి దానిని మనం వెంట తీసుకెళ్లలేము. ఒక్కోసారి ఇంట్లోనే మరిచి వెళ్లినప్పుడు అవసరమైతే పని ఆగిపోయే పరిస్థితులు కూడా తలెత్తుతాయి. ఇకపై ఆ సమస్య ఎదురవకుండా మీ స్మార్ట్‌ఫోన్‌లోనే ఈ డిజిటల్ ఓటర్ ఐడీ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం రెండేళ్ల క్రితమే డిజిటల్ ఓటర్ ఐడీ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకునే ఫీచర్ తీసుకొచ్చింది. అంటే ఆధార్, పాన్ కార్డు మాదిరిగా డిజిటల్ కాపీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీ స్మార్ట్‌ఫోన్‌లో డిజిటల్ కాపీని ఉంచుకుని ఎప్పుడు అవసరం అయితే అప్పుడు సులభంగా వినియోగించుకోవచ్చు. ఎన్నికల సమయంలోనూ ఈ డిజటల్ కార్డును చూపించి ఓటు వేయచ్చు కూడా. అయితే భారత్‌లో ప్రస్తుతం 9.8 కోట్ల మంది ఓటర్లకు ఇ-ఓటర్ ఐడీ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉన్నా 1 శాతం మంది మాత్రమే దీనిని సద్వినియోగం చేసుకున్నారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ఇక మీ డిజిటల్ ఓటర్ కార్డును ఎడిట్ చేయలేని పీడీఎఫ్ ఫైల్ రూపంలో పొందవచ్చు. దీన్నే ఎలక్ట్రానిక్ ఎలక్టోరల్ ఫోటో ఐడీ కార్డ్‌గా పిలుస్తారు. కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారిక పోర్టల్ నుంచి దీనిని సులువుగా పొందవచ్చు. పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకున్న డిజిటల్ కార్డును ప్రింట్ తీసుకుని లామినేట్ సైతం చేయించుకుని వినియోగించుకోవచ్చు.




**డిజిటల్ కార్డు డౌన్‌లోడ్ ఇలా..**

1 - ముందుగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://eci.gov.in/e-epic% లోకి వెళ్లండి. 2 - ఈసీ వెబ్‌సైట్‌లో ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నట్లయితే ఆ వివరాలతో లాగిన్ కావాలి. లేకపోతే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

3 - వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత హోమ్ పేజీలో %వ-వజూఅఎ ఐశీఞఅశ్రీశ్రీఱఎ% ఆప్షన్ కనిపిస్తుంది దానిపైన క్లిక్ చేయాలి. 4 - మీ ఓటర్ కార్డు నెంబర్ ఎంటర్ చేసి, రాష్ట్రం పేరు సెలెక్ట్ చేసి సెర్చ్ చేయాలి. 5 - వివరాలు అన్ని పూర్తి చేసిన తర్వాత %ూవఅఎ ుూ% పైన క్లిక్ చేయాలి. 6 - ఆ ఓటర్ ఐడీ కార్డుకు లింక్ అయిన మీ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేస్తే మొబైల్ నెంబర్ వెరిఫై అవుతుంది. 7 - ఆ తర్వాత క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి %ఐశీఞఅశ్రీశ్రీఱఎ వ-జుూ×జ% పైన క్లిక్ చేయాలి. 8 - నాన్ ఎడిటెబుల్ పీడీఎఫ్ ఫార్మాట్‌లో డిజిటల్ ఓటర్ ఐడీ కార్డ్ డౌన్‌లోడ్ అవుతుంది. అంతే నిమిషాల్లోనే మీ స్మార్ట్ ఫోన్‌లో డిజిటల్ కార్డు ఉంటుంది. మరోవైపు.. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్నవారు, ఓటర్ ఐడీ లేకపోతే ఫామ్ 6 రిఫరెన్స్ నెంబర్‌తో డిజిటల్ ఓటర్ ఐడీ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే, ఈ డిజిటల్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలంటే నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్‌లో రిజిస్టర్ అయి ఉండాలి. అలాగే ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్ అప్డేట్ చేసుకొని ఉండాలి.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ముదిగొండ మార్చి 09(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రమైన ముదిగొండ 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలు,చెట్లు తొలగింపు మరమ్మతులు ఉన్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నదని విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పారిశ్రామిక,గృహ వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

# తెలంగాణ పంచాయతీరాజ్ మిని స్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలను నేరుగా నిర్వహించాలి

**రాష్ట్ర అధ్యక్షులు నవల్ల సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి శ్రీ ఆకుల నందకుమార్ ను కలిసిన సంఘం నాయకులు**

**ఖమ్మం మార్చి 9 ప్రజా జ్యోతి.**



తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నవల్ల సత్యనారాయణ రెడ్డిని హైదరాబాద్ వారి స్వగృహం లో , ప్రధాన కార్యదర్శి శ్రీ ఆకుల నందకుమార్ ను వికారాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కలిసి శివరాత్రి శుభాకాంక్షలు ఆ సంఘ నాయకులు తెలియజేశారు . అదేవిధంగా ఖమ్మం జిల్లా సంఘ ఎన్నికలపై చర్చించారు అని నాయకులు తెలిపారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాసంఘ ఎన్నికలను వెంటనే నేరుగా నిర్వహించాలని వినతి పత్రం సమర్పించారు . వారు దీనిపై వివరణ ఇస్తూ 2022 వ సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ లో జరిగిన రాష్ట్ర ఈసీ సమావేశంలో అన్ని జిల్లా యూనిట్ ఎన్నికలను నేరుగా నిర్వహించుటకు తీర్మానించడం అయిందని, కావున ఇకముందు అన్ని జిల్లాలలో జిల్లా ఎన్నికలను నేరుగా జరుపుకోవాలని సూచించారు . ఇప్పటికే ఈ విషయాన్ని అన్ని జిల్లాల కన్వీనర్లకు , కో-కన్వీనర్లకు తెలియజేశామని చెప్పారు . ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘనాయకులు వై.శ్రీకాంత్ రెడ్డి , ఖమ్మం జిల్లా సంఘ నాయకులు యం.వి.కె.యస్ ప్రసాద్ , భాగం వేణు , జీవన్ రెడ్డి , పాపారావు , రజని , ఆదిత్య , ప్రవీణ్ , సీతారాములు , ఎస్వి.శాస్త్రి , ఆసిఫ్ , బద్ది వెంకటేశ్వర్లు, గాదె శ్రీనివాస్, చందన్, కొండా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు కు అభినందలు తెలిపిన టీయూ డబ్ల్యూయుజే (టీజేఫ్)



**ఖమ్మం మార్చి 9 ప్రజాజ్యోతి.**

ఇటీవల రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయిన వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) ను టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో శనివారం వద్దిరాజు స్వగృహం లో యూనియన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా జర్నలిస్టులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడారు. భవిష్యత్ లో ప్రజాకాంక్ష మేరకు రాజకీయ పరంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్.జానీపాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,మీడియా ఇంచార్జ్ పెరబోయిన తిరుపతి రావు,జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు,మందుల ఉపేందర్, జీవన్ రెడ్డి,వెంకట కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.